ప్రభుత్వ పాఠశాలల్లో వంట సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండలంలో ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం అందించిన వంట పాత్రలను మధ్యాహ్న భోజన నిర్వాహకులకు జెడ్‌పిటిసి సభ్యులు బోనం సాయిబాబా శుక్రవారం అందించారు. ఈ కార్య క్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా మధ్యాహ్న భోజన పథకంలో రాష్ట్ర ప్రభుత్వం గొప్ప మార్పులు తీసుకు వచ్చిందన్నారు. మండల అభివృద్ధి అధికారిణి నాతి బుజ్జి మాట్లాడుతూ వంట పాత్రలు, పరికరాలు ఎప్పటి కప్పుడు పరిశుభ్రంగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సూచించారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర ఔట్ సోర్సింగ్ డైరెక్టర్ కప్పల శ్రీధర్, మండల నాయకులు కనుమూరి శ్రీనివాస రాజు, మండల విద్యాశాఖాధికారులు వర ప్రసాద్, పాచ్చా సాహెబ్, ఉపాధ్యాయులు, పాఠశాల మధ్యాహ్న భోజన నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

'తూర్పు'న సాబ్జీ అడుగుజాడ

- అనేక ప్రజా ఉద్యమాల్లో ప్రత్యక్ష భాగస్వామ్యం
- ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల సమస్యలపై అలుపెరుగని పోరాటం
- శాసన మండలిలో ప్రజాగళం వినిపించిన సాబ్జీ
- ఆయన మృతితో జిల్లాలో విషాదం

ఎప్పుడూ చెరగని చిరునవ్వుతో ప్రతి కార్యకర్తనూ పేరుపేరునా పిలుస్తూ అందరినీ కలుపుకుపోయే మనస్తత్వం ఆయనది. సమస్యల సాధనలో దూకుడైన శైలి ఆయన సొంతం. పిడిఎఫ్ ఎంఎల్‌సిగా ప్రభుత్వం ఇచ్చే అనేక సౌకర్యాలను ఆయన త్యజించి సాధారణ పౌరునిగా నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల కోసం పనిచేసిన నాయకుడు షేక్ సాబ్జీ. ఆయనకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాతో విడదీయరాని బంధం ఉంది. ఆయన మృతి జిల్లా వాసులను కలిచివేసింది. భౌతికంగా ఆయన దూరమైనా ఆయన వేసే ఉద్యమ అడుగుజాడలు జిల్లాలో చెరగని ముద్రలుగా నిలిచాయి.

ఎన్నికల ప్రచారంలో సాబ్జీ(ఫైల్)

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి, కాకినాడ ప్రతినిధి

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో జరిగిన ప్రజా ఉద్యమాల్లో ఎంఎల్‌సి సాబ్జీ తనదైన పాత్ర పోషించారు. ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలపైనా కాకుండా కార్మికులు, స్కీమ్ వర్కర్ల సమస్యలపైనా, పేదలు, రైతులు, కౌలు రైతుల సమస్యలపైనా శాసనమండలిలో తన గళాన్ని వినిపించారు.

కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై జరిగిన పోరాటాల్లో ఆయన కీలకంగా వ్యవహరించారు. రాజమహేంద్రవరంలో కందుకూరి వారి ఆస్తులు ప్రభుత్వ పరం చేయాలని, అప్పటి శాసనమండలి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ విఠపు బాలసుబ్రహ్మణ్యం, పిడిఎఫ్ ఎంఎల్‌సిలు ఐ.వెంకటేశ్వరరావు, కెఎస్.లక్ష్మణరావులను కలుపుకొని ప్రజా భాగస్వామ్యంతో పోరాటాలు చేశారు. ఆ పోరాట ఫలితంగానే నేడు కందుకూరి విద్యా సంస్థలు ప్రభుత్వంలో విలీనం అయ్యాయి. అలాగే అధ్యాపకుల వేతనాల జిఒ విడుదల కోసం ప్రిన్సిపల్ సెక్రటరీ, విద్యా శాఖ మంత్రిని కలిసి విజయం సాధించారు. మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. కోవిడ్ సమయంలో ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టకుండా ఉపాధ్యాయులకు వ్యాక్సినేషన్ సెంటర్ల వద్ద డ్యూటీలు వేయడాన్ని వ్యతిరేకించారు. వారిని వెనక్కి తీసుకురావడంలో కీలకంగా వ్యవహరించారు. సిపిఎస్ రద్దు కోసం ఇచ్ఛాపురం నుంచి చేపట్టిన యాత్రలో బైక్‌పై మండుటెండలో ప్రయాణం చేసి స్ఫూర్తిగా నిలిచారు.

ఈ ఏడాది ఆగస్టులో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో చేపట్టిన సైకిల్ యాత్రలోనూ ఆయన భాగస్వాములయ్యారు. స్వయంగా సైకిల్ తొక్కి విద్యార్థులతో మమేకమయ్యారు. విద్యార్థి సంఘం వెలుగులోకి తెచ్చిన అనేక సమస్యలను శాసన మండలిలో ప్రస్తావించారు. కార్మికుల సమస్యలపై జరిగిన పోరాటాల్లోనూ భాగస్వాములయ్యారు. ఆయనకు ఎంతో ఇష్టమైన పిల్లల పండుగ బాలోత్సవం రాజమహేంద్రవరంలో నిర్వహించడానికి సాయశక్తుల కృషి చేశారు. గోదావరి బాలోత్సవం గౌరవాధ్యక్షులుగా వ్యవహరించారు. దీని విజయంలో కీలకపాత్ర పోషించారు. ఈ కార్యక్రమం ముగింపు సభలో ఆయన జ్ఞాపకాలను గుర్తుచేస్తూ చిన్నారులను ఉత్సాహపరిచారు. తాజాగా 2024 బాలోత్సవానికి కూడా ఆయన గౌరవాధ్యక్షులుగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ నెల 19న జరిగే బ్రోచర్ ఆవిష్కరణలో ఆయన పాల్గొనేందుకు హాజరు కావల్సి ఉంది. ఇంతలోనే రోడ్డు ప్రమాదంలో ఆయన మరణించారు. ఆయన మృతి జిల్లా ఉద్యమాలకు తీరని లోటు అని జిల్లాలోని విద్యార్థి, ఉపాధ్యాయ, ప్రజా సంఘాల నాయకులు అన్నారు.

2021 మార్చి 17న జరిగిన ఉభయగోదావరి జిల్లాల టీచర్స్ ఎంఎల్‌సి ఎన్నికల్లో సాబ్జీ విజయం సాధించారు. అనంతరం ఆయన కాకినాడ జెఎన్‌టియుకె కౌంటింగ్ కేంద్రం వద్ద విజయకేతనం చూపిస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన భారీ ర్యాలీలో పాల్గొన్నారు. కాకినాడ నగరమంతా జరిగిన మోటారు సైకిల్ ర్యాలీలో ఆయన ఉత్సాహంగా పాల్గొన్నారు.

బస్సుయాత్రలో భాగంగా పిడిఎఫ్ ఎంఎల్‌సిలతో షేక్ సాబ్జీ (ఫైల్)

2022 జనవరి 29న పిఆర్‌సి సాధన సమితి ఆధ్వర్యంలో కాకినాడ ధర్నా చౌక్ వద్ద ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల రాష్ట్ర స్థాయి రిలే దీక్షలు జరిగాయి. దీనికి ఆయన మద్దతుగా పాల్గొన్నారు. 11వ పిఆర్‌సిపై ప్రభుత్వం చేసిన జాప్యాన్ని తీవ్రంగా ఎండగట్టారు.

2022 జూలై 25 నుంచి 31 వరకు పలాస నుంచి పెనుగొండ వరకూ జరిగిన 'బడి కోసం బస్సు యాత్ర' కాకినాడ వచ్చింది. ఈ యాత్రలో పిడిఎఫ్ ఎంఎల్‌సిలు అందరూ పాల్గొన్నారు. ఇందులో సాబ్జీ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. యాత్ర సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన ఉత్తేజ పూరితమైన ప్రసంగాలు చేశారు.

2022 నవంబర్ 29న కాకినాడ టీచర్స్ హోమ్‌లో జరిగిన ఆశా వర్కర్స్ యూనియన్ కాకినాడ జిల్లా 5వ మహాసభల్లో ఆయన పాల్గొన్నారు. అలుపెరుగని పోరాటాల ద్వారా మాత్రమే సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశాల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపారు.

2023 నవంబర్ 12న కాకినాడ జెఎన్‌టియుకెలో జరిగిన జెవివి 17వ రాష్ట్ర ప్లీనరీ సమావేశాల్లో పాల్గొన్నారు. ప్రజల కోసం, సైన్స్ ప్రగతి కోసం సైన్స్, పర్యావరణం కోసం సైన్స్ నినాదాలతో పనిచేస్తున్న జెవివి ప్రజా సైన్స్ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు మరింత కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

అమలాపురంలోని యుటిఎఫ్ హోమ్‌లో సాబ్జీ చిత్రపటం వద్ద నివాళులు

సాబ్జీ మృతికి పలువురి సంతాపం

ప్రజాశక్తి-యంత్రాంగం

పశ్చిమగోదావరి జిల్లా ఉండి మండలం చెరుకువాడ వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పిడిఎఫ్ ఎంఎల్‌సి షేక్ సాబ్జీ శుక్రవారం దుర్మరణం పాలయ్యారు. ఆయన మృతికి ప్రజాసంఘాల నాయకులు, యుటిఎఫ్‌నాయకులు సంతాపం తెలిపారు.

అమలాపురం పిడిఎఫ్ ఎంఎల్‌సి షేక్ సాబ్జి మృతికి ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సంతాపాన్ని తెలిపింది. శుక్రవారం అమలాపురం స్థానిక ఎంప్లాయిస్ హోమ్ నందు జరిగిన జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహిస్తున్నారు. ఎంఎల్‌సి షేక్ సాబ్జీ మరణ వార్త విని జిల్లా కమిటీ సంతాపంతెలియజేసింది. సంతాపం తెలియజేసిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు, ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి సఖిలే సూర్యనారాయణ, జిల్లా అధ్యక్షురాలు కుడిపూడి రాఘవమ్మ, జిల్లా ఆఫీస్ బేరర్స్ పాము బాలయ్య, బీర వెంకట్రావు, తాడి శ్రీరామ్మూర్తి, డి.దైవవాణి, మంగాదేవి తదితరులు ఉన్నారు. సాబ్జీ మృతికి జిల్లా యుటిఎఫ్ సంతాపాన్ని వ్యక్తం చేసింది. అమలాపురంలో యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో సాబ్జీ చిత్రపటానికి పలువురు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షు,ప్రధాన కార్యదర్సులు పి.వెంకటేశ్వరరావు, ఎంటివి.సుబ్బారావు, జిల్లా కార్యదర్శులు జివి.రమణ, పి.మురుగేశ్వరరావు, బి.చంద్రకళ, కె.శ్రీనివాస్, పి.ఎస్.శిరోమని, ఎం.వేంకటేశ్వర రావు, పి.వి.ఎస్.చంద్రరావు, బిఎన్. వేంకటేశ్వర రావు, ఐ.ఎస్.ఎం.రాజు, తదితరులు పాల్గొన్నారు. **మండపేట** ఎంఎల్‌సి సాబ్జీ మృతికి పలువురు ఉపాధ్యాయులు సంతాపం తెలిపారు. స్థానిక సత్యశ్రీ రోడ్డులోని మున్సిపల్ హైస్కూల్లో సాబ్జీ చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమలలు వేసి ఘన నివాళులు అర్పించారు. **ఉప్పలగుప్తం** పిడిఎఫ్ ఎంఎల్ సి షేక్ సాబ్జీ మృతికి భీమనపల్లిలో శుక్రవారం యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు గుత్తుల సుబ్రహ్మణ్యం అధ్యక్షతన ఉపాధ్యాయులు సంతాప సమావేశం నిర్వహించారు. **ముమ్మిడివరం** ఎంఎల్‌సి సాబ్జీ సంతాప సభ స్థానిక యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో యుటిఎఫ్ మండల శాఖ బాధ్యుడు ఎస్.శ్రీనివాస్ రావు అధ్యక్షతన జరిగింది. సభలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి టి.దుర్గా ప్రసాద్, జె.భైరవ స్వామి, ఆర్‌బివి.రమణ, కెఎన్‌వి.నారాయణ, జనిపల్లి సత్యనారాయణ ఆర్. నాగార్జున, వి.బాబాయ్ తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** ఎంఎల్‌సి షేక్ సాబ్జీ మృతికి విఆర్‌ఒల సంఘం రాష్ట్ర నాయకులు మద్దాల బాపూజీ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల విఆర్‌ఒల గౌరవఅధ్యక్షులు, రెవెన్యూఎంప్లాయిస్‌అసోసియేషన్,ప్రభుత్వ ఉద్యోగుల సంఘం, కోనసీమ జిల్లా అసోసియేట్ సంఘాలు సభ్యులు తదితరులుసంతాపం తెలిపారు.



మోడ్రన్ విద్యాసంస్థల అధినేత లయన్ జివి.రావు

17న 'మోడరన్' స్కాలర్‌షిప్ టెస్ట్

ప్రజాశక్తి-రామచంద్రపురం

ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు గణితం, ఫిజికల్ సైన్స్,బయాలజికల్ సైన్స్, జనరల్ ఇంగ్లీష్ సబ్జెక్టుపై నవంబర్ వరకు ఉన్న సిలబస్‌పై ఈ నెల 17 ఆదివారం ఉదయం 9గంటలకు మోడరన్ స్టార్ పేరుతో స్కాలర్‌షిప్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు మోడరన్ అధినేత లయన్ జివి. రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.విజేతలకు బహుమతి ప్రదానం జరుగుతుందని ఇంటర్ ప్రిన్సిపాల్ సిహెచ్ రాజేష్ తెలియజేశారు. ఆసక్తి గల విద్యార్థులు ఆదివారం ఉదయం 9 గంటలకు మోడరన్ కాలేజీ కి వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకుని పరీక్షకు హాజరు కావాలన్నారు.

జీవనోపాధి కల్పించడమే లక్ష్యం

ప్రజాశక్తి-మామిడికుదురు

క్రాస్ మిషన్ ఆధ్వర్యంలో గ్రామీణ మహిళలకు జీవనోపాధి కల్పించడమే లక్ష్యంగా పనిచేయడం అభినందనీయమని ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు అన్నారు. పాశర్లపూడి లోమిషన్ ఆధ్వర్యంలో నిర్మించిన మహిళా సాధికారిత భవనాన్ని శుక్రవారం ఎంఎల్ఎ ప్రారంభించారు. 10మందికి ఉచిత కుట్టు మిషన్లు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొనుకు ప్రేమ జ్యోతి, తదితరులు పాలుగున్నారు.

కార్టూ'నిజం'

రాష్ట్రంలో దుర్భిక్ష పరిస్థితులు

- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు
- తుఫాను వల్ల నష్టపోయిన రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మికులను ఆదుకోవాలి
- 20,21తేదీలో గ్రామ సచివాలయాల ముందు ధర్నాల జయప్రదానికి పిలుపు

సమావేశంలో మాట్లాడుతున్న దడాల సుబ్బారావు

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం స్థానిక ఎంప్లాయిస్ హోమ్ నందు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ,రైతు సంఘం, కౌలు రైతు సంఘాల ఉమ్మడి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కుడుపూడి రాఘవమ్మ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్రంలో తీవ్రవమైన దుర్భిక్ష పరిస్థితి నెలకొందన్నారు. 15 సంవత్సరాలుగా ఏ నాడు లేనంత తీవ్రమైన కరవు ఏర్పడిందన్నారు. ఒక ప్రక్క అనావష్టి మరో ప్రక్క అతివష్టి వల్ల రైతులు, వ్యవసాయ కార్మికులు కోలుకోలేని దెబ్బ తిన్నారన్నారు. గ్రామాల్లో వ్యవసాయ కార్మికులకు పని లేక లక్షలాది మంది వలసలు పోయారన్నారు. కౌలు రైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందన్నారు. మన రాష్ట్రంలో గడిచిన 4 సంవత్సరాల కాలంలో సుమారు 10వేల మంది రైతు, కౌలు, వ్యవసాయ కార్మికులు ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యాలతో ఆత్మహత్యలు చేసుకున్నట్లు ప్రభుత్వ లెక్కలు తెలియజేస్తున్నాయన్నారు.. ఈ నేపథ్యంలో కరువులో చిక్కుకున్న రైతు, కౌలు, వ్యవసాయ కార్మికులు, వత్తి దారులను ఆదుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావడానికి ఈ నెల 20, 21 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సచివాలయాలు ముందు ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపట్టాలని రైతు కౌలు రైతు వ్యవసాయ కార్మిక సంఘాల రాష్ట్ర కమిటీలు పిలుపునిచ్చాయి. కార్యక్రమంలో రైతాంగం, వ్యవసాయ కార్మికులు, వత్తి దారులు పాల్గొనాలని సచివాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కార్య వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో తుఫాను వల్ల ప్రజలు, రైతులు, వ్యవసాయ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ప్రభుత్వం పంట నష్ట పరిహారం చెల్లించాలన్నారు. ఆరు నెలలపాటు వ్యవసాయ కార్మికులకు పేదలకు కౌలు రైతులకు పేద రైతులకు ఉచితంగా రేషన్ సప్లై చేయాలని ప్రతి కుటుంబానికి పదివేల రూపాయలు చెల్లించాలని వ్యవసాయ రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పీతల రామచంద్రరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సఖిలే సూర్యనారాయణ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాము బాలయ్య ,బీర వెంకట్రావు, జీవిత, మంగాదేవి, తాడి శ్రీరామ్మూర్తి ,జి దైవవాణి, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తం పంచాయతీ కొత్త చెరువులో ఎంపీ చింతా అనురాధ సమకూర్చిన రూ.5 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను బుధవారం స్థానిక సర్పంచ్, సర్పంచ్‌ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిటిసి తాళ్ల లక్ష్మీనరసాయమ్మ, వైసిపి రైతు విభాగం మండల అధ్యక్షుడు చిక్కం బాలయ్య, వైసిపి జిల్లా కార్యదర్శి నిమ్మకాయల హనుమంత శ్రీనివాసరావు, గోడి ఆదిలక్ష్మి, దుర్గారావుతదితరులు పాల్గొన్నారు.

'గుడ్‌సీడ్' సేవలు ఆదర్శనీయం: ఆర్‌డిఒ

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

పేదలకు విద్య వైద్యం తోపాటు పలు సేవా కార్యక్రమాలు అందిస్తున్న గుడ్ సీడ్ ఫౌండేషన్ సేవలు ఆదర్శనీయమని అమలాపురం ఆర్‌డిఒ జి.కేశవ వర్ధన్ రెడ్డి ప్రశంసించారు. చల్లపల్లి పంచాయతీ జగ్గరాజుపేటలో శుక్రవారం గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్, అమలాపురం నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు కుంచే రమణారావు అధ్యక్షతన గుడ్ సీడ్ ఫౌండేషన్ 3వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించి పేద మహిళలకు కుట్టు మిషన్ లు వికలాంగులకు ట్రై సైకిళ్లు అందజేశారు.అలాగే తల్లిదండ్రులు కోల్పోయిన అనాథలకు నిరుపేదలకు ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్లు,పేద విద్యార్థులకు ప్రోత్సాహకాలను ఆర్‌డిఒ కేశవ వర్ధన్ రెడ్డి, తహశీల్దార్ జె.వెంకటేశ్వరి చేతుల మీదుగా రమణారావు లబ్ధిదారులకు అందజేసి సామాజిక సేవ కార్యకర్తలను రమణారావు సత్కరించారు. రమణారావు మాట్లాడుతూ విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమన్న అంబేద్కర్ ఆలోచన విధానంతో తాను పేదరికంలో నుంచి వచ్చినప్పటికీ సంపాదించిన దానిలో కొంత విద్యా వైద్యానికి వెచ్చిస్తున్నట్టు తెలిపారు.అలాగే రమణారావు పుట్టినరోజు సందర్భంగా భారీ కేక్ ను ఈ సందర్భంగా అభిమానుల మధ్య రమణారావు, సునీత దంపతులు కట్ చేశారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



డిపాజిట్ బాండ్లు అందజేస్తున్న ఆర్‌డిఒ కేశవవర్ధన్ రెడ్డి, తహశీల్దార్ వెంకటేశ్వరి, రమణారావు

ముగిసిన ఆశ వర్కర్ల ధర్నా

ప్రజాశక్తి -అమలాపురం

రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఆశా వర్కర్స్ తమ సమస్యలపై జిల్లాలో అమలాపురం కలెక్టరేట్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా,36 గంటల దీక్ష రెండవ రోజు శుక్రవారం విరమించారు. ఈ ధర్నా ను ఉద్దేశించి పిడిఎఫ్ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి కె.కృష్ణవేణి, నూకల బలరామ్,దుర్గా ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కారేం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో ఆశ వర్కర్ల వేతనాలు వెంటనే పెంచాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, పనిభారాన్ని తగ్గించాలని, ఎఎన్ఎం ట్రైనింగ్ అయినా ఆశ వర్కర్లకు ఎఎన్ఎం పోస్టు ఇవ్వాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లకు జాబ్ చార్ట్ ప్రకటించాలని, కోవిడ్ కాలంలో అనేకమంది ఆశ వర్కర్లు చనిపోయారని వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. అలాగే అర్బన్ హెల్త్ సెంటర్లో జనాభా 2500 మించి ఆశ వర్కర్లకు ఇవ్వకూడదన్నారు. అలాగే ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ధర్నాకి బిల్డింగ్ వర్కర్స్ జిల్లా నాయకులు మోహన్ రావు, పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు నిమ్మకాయలు వెంకటేశ్, అంగన్‌వాడీ నాయకులు, దైవ కృప, కాంగ్రెస్ పార్టీ ఎస్‌సి డిపార్ట్మెంట్ జిల్లా చైర్మన్ వడ్డీ నాగేశ్వరరావు, యుటిఎఫ్, ఎస్ టి యు సంఘాల నాయకులు మద్దతు తెలియజేశారు. రెండవ రోజు సాంస్కృతి కార్యక్రమాల్లో ఆశాలు పాల్గొన్నారు. ఆశాల దీక్షలకు జనసేన నాయకులు మద్దతు తెలియజేశారు. ఈ ధర్నాలో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్తేర్ రాణి, ఉమా మహేశ్వరి, బేబీ, ఇందిరా సుభాషిని, దుర్గా, ధనలక్ష్మి పద్మ, భువనేశ్వరి, ఈశ్వరి, దేవి, నాగమణి, బాలవేణి, దుర్గా లక్ష్మీ, అంజలి, దేవి ఉమా, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు. అనంతరం పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి చిత్రపటానికి సిఐటియు జిల్లా కార్య దర్శులు జి. దుర్గాప్రసాద్, కె.కృష్ణవేణి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఐదవ జిల్లా కార్యదర్శి వరలక్ష్మి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కుడుపూడి రాఘవమ్మ, బాలయ్య, మంగాదేవి, వెంకట్రావు ఆశ వర్కర్లకు మద్దతు ప్రకటించారు.

ధర్నాలో పాల్గొని ప్రసంగిస్తున్న ఎంఎల్‌సి ఐవి, పాల్గొన్న కె.కృష్ణవేణి

సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ప్రజాశక్తి-రామచంద్రపురం

ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలని మండల పరిషత్ అధ్యక్షులు అంబటి భవాని పిలుపునిచ్చారు. పల్లెకి పోదాం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రామచంద్రపురం మండలం ఏరుపల్లి గ్రామపంచాయతీ వద్ద ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు వైసిపి గత నాలుగు సంవత్సరాలలో పరిపాలనలో రాష్ట్రంలో జరిగిన అభివద్ధి కార్యక్రమాలతో పాటు ఏరుపల్లి గ్రామం అభివద్ధి పనులు వివరించారు. అనంతరం వాలంటీర్లకు కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎం శ్రీధర్, సచివాలయం సిబ్బంది, వైసిపి అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కిట్లు పంపిణీ చేస్తున్న ఎంపిపి భవాని

జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష

ప్రజాశక్తి-రామచంద్రపురం

జాతీయస్థాయి ఆరోగ్య కార్యక్రమాలపై జిల్లా వైద్య శాఖ అధికారి ఎందుర్గారావు దొర శుక్రవారం సమీక్ష నిర్వహించారు. రామచంద్రపురం మండల పరిషత్ కార్యాలయం వద్ద డివిజన్లోని 17 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల పనితీరును డాక్టర్ ఎం.దుర్గారావు దొర, జిల్లా ఎఫ్‌డిపి నోడల్ ఆఫీసర్ డాక్టర్ సుమలత సమీక్షించారు. ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం లో మెడికల్ ఆఫీసర్లు అంగనవాడీ స్కూల్ సందర్శించి పిల్లల యొక్క ఆరోగ్య స్థితినితెలుసుకోవాల్సిందిగా సూచించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో జరిగిన రిఫరల్ కేసులను అవసరత గల నెట్వర్క్ ఆసుపత్రులకు పంపించి ఫాలోఅప్ సర్వీసెస్ అందించాలని సూచించారు. కార్యక్రమంలో రామచంద్రపురం సబ్ డివిజనల్ ఆఫీసర్ ఆఫీసర్ డాక్టర్ ప్రశాంతి, డివిజనల్ సూపర్‌వైజర్ జి.కమల్ శేషు, మెడికల్ ఆఫీసర్లు మరియు జిల్లా కార్యాలయ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

వికలాంగులకు బహుమతుల అందజేత

ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలి

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వికలాంగ విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారికి ప్రోత్సాహాన్ని అందించాలని జెడ్‌పిటిసి సభ్యుడు బోనం సాయిబాబా, రాష్ట్ర ఔట్సోర్సింగ్ డైరెక్టర్ కప్పల శ్రీధర్ అన్నారు. శుక్రవారం వికలాంగ దినోత్సవాన్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. మండలంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి, వారిని ప్రోత్సాహించాలన్నారు. మండల అభివద్ధి అధికారి నాతి బుజ్జి మాట్లాడుతూ వికలాంగ విద్యార్థులను ప్రోత్సాహిస్తే అన్ని రంగాల్లో రాణిస్తారన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఇటువంటి వికలాంగ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.కార్యక్రమంలో మండల నాయకులు కనుమూరి శ్రీనివాస రాజు, మండల విద్యాశాఖాధికారులు వర ప్రసాద్, పాచ్చా సాహెబ్, ఐఇఆర్ టీచర్లు అరుణ, జానకి, ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

'ఎడ్యుకేర్' విద్యార్థినులకు అవగాహన

విద్యార్థులు పర్యావరణంపై అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి - మామిడికుదురు

ప్రతి విద్యార్థి పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచుకోవాలని ఎపి నేషనల్ గ్రీన్ కార్పొరేషన్ డైరెక్టర్ జి.స్రవంతి ఐఎఎస్ తెలిపారు. నగరం ఎడ్యుకేర్ విద్యాసంస్థల ఆవరణలో కరస్పాండెంట్ కె.మురార్జీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పర్యావరణ, పచ్చదనం, సమతుల్యత, వాటి ప్రాధాన్యత అనే అంశాలపై పదవ తరగతి విద్యార్థులతో అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి మొక్కలు నాటి పర్యావరణాన్ని పర్యరక్షిస్తే ఆరోగ్యవంతమైన సమాజంలో జీవించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎస్.లక్ష్మీ నారాయణ, ఎంఇఒ-2 ఎమ్.వెంకన్నబాబు, స్కూల్ కరస్పాండెంట్ కె.సత్యవాణి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

చిన్నలంక కాలువలో రెండు మృతదేహాల స్వాధీనం

ప్రజాశక్తి - అంబాజీపేట

పుల్లేటికుర్రు చినలంక కాలువలో రెండు గుర్తు తెలియని మృతదేహాలను స్థానికులు గుర్తించారు. పలివెల నుండి ముక్కామల ప్రధాన పంట కాలువలో రెండు గుర్తుతెలియని మృతదేహాలను స్థానికులు శుక్రవారం గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. అంబాజీపేట పోలీసులు జేవిఎస్.ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. 35 ఏళ్ల మహిళ, 13 ఏళ్ల బాలికగా గుర్తించి మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

అగ్ని ప్రమాదంలో తాటాకిల్లు దగ్ధం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో తాటాకిల్లు పూర్తిగా దగ్ధం అయినట్లు ముమ్మిడివరం అగ్నిమాపక కేంద్రం సహాయ అగ్నిమాపక అధికారి కె.మురళి కొండబాబు తెలిపారు. భాదితులు మరియు అగ్నిమాపక అధికారి తెలిపిన వివరాల ప్రకారం..ముమ్మిడివరం నగర పంచాయతీ 4వ వార్డు సంత మార్కెట్ ఏరియాలోని మంద బయలు ప్రాంతంలో శుక్రవారం మధ్యాహ్నం మోర్త ఆదిలక్ష్మి భర్త ఆనందరావుకు చెందిన తాటాకింటి నుంచి అకస్మాత్తుగా మంటలు వచ్చాయి. దీంతో స్థానికులు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. అగ్ని మాపక కేంద్రం ఇన్ ఛార్జ్ అధికారి కొండబాబు అద్వర్యం లో సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మంటలు చుట్టు పక్కలకు వ్యాప్తి చెందకుండా అదుపుచేశారు.ఈ అగ్ని ప్రమాదంలో భాదితులు కట్టు బట్టలతో బయట పడ్డారని తెలిపారు. బాధితురాలు ఆదిలక్ష్మి కుమార్తె పెళ్ళి కోసం దాచిన రూ.1.50 లక్షలు, పెళ్లి దుస్తులు మరియు ఇంటికి సంబంధించిన దస్తావేజులు కాలి బూడిదైనట్లు బోరున విలపిస్తున్నారు.

నాటు సారా స్వాధీనం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ప్రత్తిపాడు ఎస్ఇబి సిబ్బంది పలుప్రాంతాల్లో నిర్వహించిన దాడుల్లో 21 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఇబి సిఐ పి.అశోక్ మాట్లాడుతూ అప్పన్నపాలెం గ్రామంలో ఆరు లీటర్ల సారతో ఒక మహిళను, రామచంద్రపురం గ్రామంలో 5 లీటర్ల సారాతో ఒక వ్యక్తిని, సోమవారం గ్రామంలో ఐదు లీటర్ల సార్‌తో ఒక వ్యక్తిని, తామరాడు గ్రామంలో ఐదు లీటర్ల సారాతో మహిళను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో డిటిఎఫ్ ఎస్ఐ జై విజయ్ కుమార్, సిబ్బంది కృష్ణార్జున, దొరబాబు, రాజు, వెంకటేశ్వరరావు, వీరభద్రరావు, రామకృష్ణ పాల్గొన్నారు.

దీప్తి అధినేత డివిఎస్‌కు 'బ్రెయిన్ ఫీడ్' అవార్డు

ప్రజాశక్తి-మామిడికుదురు

విద్యా సంస్థ ల ద్వారా విద్యార్థుల సర్వతోముఖాభివద్ధికి ఉత్తమ విద్యను అందజేసే దేశంలో ఉత్తమ విద్యాలయాలకు ఏటా ప్రధానం చేసే "బ్రెయిన్ ఫీడ్" అవార్డును మామిడికుదురు దీప్తి విద్యా సంస్థల అధినేత డి.వి.వి.సత్యనారాయణ శుక్రవారం అందుకున్నారు. తెలంగాణా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ హైటెక్స్ లో జరిగిన కార్యక్రమంలో ఆయనకుశుక్రవారం ఈ అవార్డును ఈటీ టెక్, బ్రెయిన్ ఫీడ్ సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయ ఎంఎల్‌సి రామచంద్రారెడ్డి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయనను దీప్తి డిగ్రీ కళాశాల సహాయ ప్రిన్సిపల్ మోకా రంగారావు, సాయి దీప్తి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జక్కంపూడి శివ ప్రసాద్, దీప్తి, సాయిదీప్తి పాఠశాలల ప్రధాన ఆచార్యులు యక్కలదేవర నాగన్నబాబు తదితరులు అభినందించారు.

మిథున్ రెడ్డిని కలిసిన జెడ్‌పిటిసి సభ్యుడు సంపదరావు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

తాడేపల్లి లోని మిథున్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఉభయగోదావరి జిల్లాల వైసిపి రీజనల్ కోఆర్డినేటర్, ఎంపీ మిధున్‌రెడ్డిని శుక్రవారం జెడ్‌పిటిసి సభ్యుడు గెద్దం సంపదరావు మర్యాదపూర్వకంగా కలిశారు. అమలాపురం ఎంపీ అభ్యర్థిత్వానికి తన పేరును పరిశీలించాలని ఈ సందర్భంగా సంపద రావు మిథున్ రెడ్డికి తన బయోడేటాను అందజేశారు. ఆయన వెంట డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ బోర్డు సభ్యుడు జిన్నూరి వెంకటేశ్వరరావు,మాజీ సర్పంచ్ శీలం సూరిబాబు ఉన్నారు.

పాశర్లపూడిలో ఓఎన్‌జిసి గ్యాస్ లీక్ అరికట్టిన అధికారులు

ప్రజాశక్తి -మామిడికుదురు

పాశర్లపూడి లో శుక్రవారం మధ్యాహ్నం పంట పొలాల్లో గ్యాస్ లీకేజీ కావడంతో రైతులు స్థానికులు భయాందోళనకు గురయ్యారు. పాశర్లపూడి లో 43వ నెంబర్ బావి నుండి నగరం జిసిఎస్ కు అనుసంధానంగా ఉన్న పైప్లైన్ లీకేజీ జరిగినట్లు గుర్తించిన స్థానికులు వెంటనే నగరం ఒఎన్జిసికి సమాచారం అందించారు. ప్రస్తుతం ఈ పైపు లైన్ నుండి ఎటువంటి గ్యాస్ సరఫరా కాకపోవడంతో అప్రమత్తమైన అధికారులు వెంటనే స్పందించి లీకేజీ అరికట్టారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

ప్రజాశక్తి - పెద్దాపురం

వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వినియోగదారుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వివిధ పాఠశాలల విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినియోగదారుల సంఘం జిల్లా కమిటీ సభ్యుడు భళ్లమూడి సూర్యనారాయణ మూర్తి మాట్లాడుతూ స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల, కొండపల్లి, వడ్లమూరు, కాండ్రకోట, కట్టమూరు విద్యార్థులకు ఈ కామర్స్, ఆన్‌లైన్ ట్రేడింగ్ వంటి అంశాలపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఉత్తమ విద్యార్థులను ఎంపిక చేసి కాకినాడలో జరిగే జిల్లా స్థాయి పోటీలకు పంపుతామన్నారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల సంఘం సెక్రటరి ఎం.భాస్కర్‌రావు, వి.శ్యామల, కె.సుధాకర్, టి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రాలను తెరవడంపై ఆగ్రహం

- పలుచోట్ల అడ్డుకున్న అంగన్‌వాడీలు
- పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదు

ప్రజాశక్తి-యంత్రాంగం

ప్రభుత్వ ఆదేశాలతో అధికారులు శుక్రవారం తాళాలు పగలగొట్టి అంగన్‌వాడీకేంద్రాలను తెరిచారు. కొన్ని చోట్ల అంగన్‌వాడీ కార్యకర్తలు దీనిని ప్రతిఘటించారు. పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదులు చేశారు.

రామచంద్రపురం అంగన్‌వాడీల సమ్మె శుక్రవారం నాలుగో రోజుకు చేరుకుంది. సమ్మెను భగ్నం చేసేందుకు ఐసిడిఎస్ ఉద్యోగులు పలుచోట్ల అంగన్‌వాడీ సెంటర్ల తాళాలను పగలగొట్టారు. దీంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. మండలంలోని ద్రాక్షారామ, వేలంపాలెం, వెళ్లపోదురు, ముచ్చిమిల్లి అడపా వారిసావరం, తాళ్ల పొలం, శీలం వారి సావరం వైయస్సార్ నగర్ తదితర ప్రాంతాల్లో ఐసిడిఎస్ పీడీలు ఆధ్వర్యంలో పగలగొట్టారు. ముచ్చిమిల్లి వద్ద తాళాలను పగలగొట్టిన సంగతి తెలుసుకున్న అంగన్‌వాడీ వర్కర్లు అక్కడికి వెళ్లి ఐసిడిఎస్ సిబ్బందిని అడ్డుకున్నారు దీంతో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. రామచంద్రపురం ఎస్ఐ సురేష్ తన సిబ్బందితో వెళ్లి అక్కడ పరిస్థితిని అదుపుచేశారు. అంగన్వాడి సెంటర్లో తాళాలు పగలగొట్టడంపై రామచంద్రపురం పోలీస్ స్టేషన్‌లో, స్థానిక ఆర్‌డిఓ కార్యాలయంలోనూ, తహశీల్దార్ ఎం.వెంకటేశ్వరరావుకు అంగన్‌వాడీవర్కర్లు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. **ఆలమూరు** అంగన్‌వాడీ కార్యకర్తలు సమ్మెలో ఉండగా మండల పరిధిలోని 72 అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించి పరిసర ప్రాంతాల్లోని అంగన్‌వాడీ కార్యకర్తలకు సచివాలయ సిబ్బంది శుక్రవారం ఫోన్ చేసి తమకు తాళాలు అప్పగించాలని కోరారు. అయితే యూనియన్ పెద్దలు తమకు ఎటువంటి ఆదేశాలు ఇవ్వనందున తాళాలు ఇచ్చే ప్రసక్తే లేదని అంగన్‌వాడీ కార్యకర్తలు చెప్పారు. దీంతో రెవెన్యూ సిబ్బంది సహకారంతో పలు అంగన్‌వాడీ కేంద్రాలకు ఉన్న తాళాలను సచివాలయ సిబ్బంది పగులగొట్టి వారు స్వాధీనం చేసుకున్నారు. కొన్నిచోట్ల అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చంటి బిడ్డ తల్లులు తాళాలు అలా ఎలా పగలు కొడతారని, మా చిన్నారుల భవిష్యత్తు ఏంటని ప్రశ్నించగా ప్రభుత్వ ఆదేశాలను తాము అమలు చేస్తున్నామంటూ వారిని అక్కడి నుండి పంపించేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు సమ్మె చేస్తుండగా తాము తెచ్చిన తాళాలను అంగన్‌వాడీ కేంద్రాలకు వేసి వాటిని సచివాలయం సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. టేక్ హోమ్ రేషన్ కార్యక్రమాన్ని మహిళా వాలంటీర్ల సహకారంతో ఇంటింటికి పంపిణీ చేస్తామన్నారు. **మామిడికుదురు** అంగన్‌వాడీలు నిర్వధిక సమ్మె చేస్తున్న నేపథ్యంలో మండల స్థాయి అధికారులు తాళాలు పగులగొట్టి శుక్రవారం సచివాలయఉద్యోగులను ఇన్‌ఛార్జిలుగా నియమించి విధులు అప్పగించారు. మండల పరిధిలో 74 అంగన్‌వాడీల్లో గర్భిణులకు, చిన్నారులకు, బాలింతలకు పోషకాహారం అందించాలని ఆదేశించారు. **కాట్రేనికోన** తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమ్మె లో ఉండగా రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ ధోరణితో సచివాలయ సిబ్బందితో అంగన్వాడి కేంద్రాల తాళాలు పగలగొట్టి వేయడంతో శుక్రవారం సాయంత్రం మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. చట్ట విరుద్ధంగా వ్యవహరించిన సోదర అధికారులపై పోలీసు వారు తగు చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని మండల అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు ఫిర్యాదులో పేర్కొన్నారు. **మండపేట** రాష్ట్ర సంఘం పిలుపు మేరకు అంగన్వాడీ కార్యకర్తలు, సహాయలు గత నాలుగు రోజులుగా సమ్మెలో పాల్గొనడంతో సంబంధిత కేంద్రాలు మూతపడ్డాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు గురు, శుక్రవారాల్లో మండపేట పట్టణం, రాయవరం, మండపేట మండలలాలలోని అంగన్‌వాడీ కేంద్రాలను సచివాలయ సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. తాళాలు పగుల గొట్టి అందులో స్టాకు రిజిస్టరులో నమోదు చేశారు. గర్భిణులకు సకాలంలో పౌష్టికాహారం అందించాల్సి ఉన్నందున కేంద్రాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. రోజుఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కేంద్రాలు తెరచి ఉంటాయని, ఆ సమయంలో వచ్చి పౌష్టికాహారం తీసుకోవచ్చన్నారు. **కపిలేశ్వరపురం** తమ డిమాండ్ల పరిష్కారం కోసం అంగన్వాడీలు నిరవధిక సమ్మె కు దిగిన నేపథ్యంలో వాటి నిర్వాహణ సచివాలయ ఉద్యోగులకు అప్పగించారు. ఈ సందర్భంగా వెదురుమూడి లోని అంగనవాడి కేంద్రాల తాళాలను ఎంపిడిఒ ఎం.రామకష్ణారెడ్డి, తహశీల్దార్ కె.సూర్యరావు సమక్షంలో పంచాయతీ, రెవెన్యూ, సిబ్బంది వాటిని పగలకొట్టారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోని స్టాకు, రికార్డులను, వారు పరిశీలించి సచివాలయ ఉద్యోగులకు అందజేశారు. కపిలేశ్వరపురం మండలంలోని 78 అంగనవాడి సెంటర్లకు గాను వాటి తాళాలను తొలగించి వాటి నిర్వహణ, బాధ్యతను, సచివాలయ ఉద్యోగులకు అప్పగించినట్లు ఎంపిడిఒ రామకష్ణారెడ్డి, తహశీల్దర్ సూర్యారావు, తెలిపారు.

కాట్రేనికోన పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

రామచంద్రపురం మండలం ముచ్చిమిల్లిలో తాళాలు తీస్తున్న ఐసిడిఎస్ సిడిపిఒతో అంగన్‌వాడీ కార్యకర్తల వాగ్వాదం

4వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె

ప్రజాశక్తి-యంత్రాంగం

తమ డిమాండ్ల సాధనే లక్ష్యంగా అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె శుక్రవారం నాలుగోరోజుకు చేరింది. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మానవహారాలు, ర్యాలీలు నిర్వహించారు.

అమలాపురం అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ చేపట్టిన సమ్మె శుక్రవారం నాలుగో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ కి నిధులు తగ్గించి అంగన్‌వాడీల సేవలు ప్రజలకు అందకుండా చేస్తోందని అన్నారు. పని భారం రోజురోజుకు పని భారం పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మెలో పి.అమూల్య, విజయ, రత్నకుమారి, మణిమాల, దైవకప ,బేబీ గంగ రత్నం, ఐసిడిఎస్ ప్రాజెక్టుకు పరిధిలోని అంగన్‌వాడీన్వాడీ టీచర్లు హెల్పర్లు పాల్గొన్నారు. **రామచంద్రపురం** మున్సిపల్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీల సమ్మెలో భాగంగా నాలుగో రోజు నల్ల చీరలు ధరించి అంగన్‌వాడీలు నిరసన ప్రదర్శన నిర్వహించారు సిఐటియు జిల్లా కార్యదర్శి నూకల బలరాం, యూనియన్ సంఘం నాయకులు ఎం. దుర్గ, 380 మంది అంగన్వాడీ వర్కర్లు నిరసన దీక్షలో పాల్గొన్నారు. **మండపేట** తమ డిమాండ్ల సాధనే లక్ష్యంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురుగా అంగన్‌వాడీ కార్యకర్తలు చేపట్టిన సమ్మె శుక్రవారం నాటికి నాలగవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు కార్యకర్తలు భారీ ర్యాలీ చేపట్టారు. స్థానిక కలువపువ్వు సెంటర్ నుంచి రాజారత్న జంక్షన్ వరకు చేరుకుని అక్కడ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జనసేన, టిడిపి, ఎమ్ఆర్‌పిఎస్ నాయకులతో కలిసి మానవహారం చేపట్టారు. అనంతరం పలువురు మాట్లాడుతూ కనీస వేతనం, పిఎఫ్, రిటైర్మెంట్ బెనిఫిట్ కల్పించాలని, పనిభారం తగ్గించాలని, ఆయాలకు ప్రమోషన్ వయస్సు 50 సంవత్సరాలకు పెంచాలని తదితర అంశాలపై ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలలో భాగంగా తెలంగాణ కంటే ఎక్కువ వేతనం ఇస్తానన్న సిఎం జగన్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. ఒకవైపు మేము శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే మరొకవైపు అంగన్వాడీ కేంద్రాల తాళాలు బద్దలు కొట్టి వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రభుత్వం తమ డిమాండ్లు అంగీకరించే వరకు సమ్మెను కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో వేగుళ్ళ వీరాజ్, ఉంగరాల రాంబాబు, ధూళి జయరాజు, మండపేట ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.బేబీ, ఆదిలక్ష్మి, సిహెచ్.రాణి, మంగాదేవి, జానకి, అనంత, దేవకి, దుర్గా, వజ్రం, కుమారి, నాగలక్ష్మి, కమల, సత్యవేణి, పద్మ, నూకరత్నం తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** అంగన్‌వాడీల డిమాండ్ల ను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని టిడిపి రాష్ట్ర అంగన్ వాడీ సంఘం అధ్యక్షురాలు మెండి కమల డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల సమ్మె శుక్రవారం నాల్గో రోజుకు చేరుకుంది. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద జయలక్ష్మీ అధ్వర్యంలో అంగన్ వాడీ కార్యకర్తలు మరియు సహాయకులు చేస్తున్న నిరసన దీక్షకు టిడిపి మహిళలు సంఘీభావం తెలిపి దీక్షలో పాల్గొన్నారు.కమల మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్ వాడీ కేంద్రాల తాళాలు పగల గొట్టే చర్యలను విరమించు కావాలని హెచ్చరించారు. నిరసన లో పలువురు మహిళలతో పాటు అంగన్ వాడీ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు దుర్గా మహేశ్వరి, విజయ, జి.మంగాయమ్మ, కనకదుర్గ, సుబ్బలక్ష్మి, సుమారు 500 మంది అంగన్ వాడీ కార్యకర్తలు మరియు సహాయకులు తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు** అంగన్వాడీ ఉద్యోగులు న్యాయబద్ధం గా చేస్తున్న ని రసనకు వై. సి. పి. ప్రభుత్వం ఆటంకాలు కలిపించడం దుర్మార్గపు చర్య అని మండల టి. డి. పి. జనసేన శ్రేణులు విమర్శించారు. మామిడికుదురు తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీల నిరసనకు మండల టిడిపి, జనసేన, మండల మాల మహానాడు సంఘము మద్దతు తెలిపింది. టి. డి. పి, జనసేన మండల అధ్యక్షులు ఎం. శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు. మద్దతు తెలిపిన వారిలో సర్పెంచ్‌లు అడబాల తాతకాపు, సుందరనీడి రాజేస్వమాం తదితరులు పాలుగున్నారు. **అంబాజీపేట** అంగన్‌వాడీల సమ్మెకు మండల టిడిపి, జనసేన శ్రేణులు కలసి సంఘీబావం తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వక్కలంక బుల్లియ్య, ఎస్‌సి నాయకులు చిన్నం విజయారావు, అక్కిశెట్టి ప్రసాద్, యడ్లపల్లి తుక్కియ్య, ఎస్.వి.రమణబాబు,మోకా శ్రీను, తదితరులు పాల్గొన్నారు. **కొత్తపేట** మండల పరిషత్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ వర్కర్ల చేస్తున్న నిరసన దీక్షా శిబిరానికి రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు తమ పార్టీ శ్రేణులతో కలసి చేరుకుని మద్దతు తెలిపారు. అంగన్‌వాడీల ఆందోళనకు జనసేన పార్టీల నాయకులు బండారు శ్రీనివాస్ మద్దతు తెలిపారు.

మండపేటలో అంగన్వాడీల మానవహారం

ముమ్మిడివరంలో మోకాళ్లపై కూర్చొని అంగన్‌వాడీల నిరసన

నల్ల దుస్తులతో రామచంద్రపురం ఆర్‌డిఒ కార్యాలయం వద్ద నిరసన

ఘనంగా 'జివిమాల్' ప్రారంభం

హాజరైన సినీనటి మీనాక్షి చౌదరి

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం బ్యాంకు స్ట్రీట్ లో నూతనంగా నిర్మించిన జి వి షాపింగ్ మాల్ శుక్రవారం ప్రముఖ సినీ నటి, గుంటూరు కారం ఫేం హీరోయిన్ మీనాక్షి చౌదరి చేతులమీదుగా ప్రారంభించారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ పచ్చని కోనసీమ అందాలు కలిగిన అమలాపురం లో నిర్మించిన జివి. మాల్ ను తాను ప్రారంభించడం సంతోషంగా ఉందని, మంచి నాణ్యత కలిగిన వస్త్రాలు ఉన్నాయని తెలిపారు, అదేవిధంగా కోనసీమ అంటే తమకు ఎంతో ఇష్టమన్నారు. అనంతరం కాసేపు ప్రేక్షకుల తో మాట్లాడి అలరించారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎంఎల్‌సి బొమ్మి ఇశ్రాయేల్, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మీడియాతో మాట్లాడుతూ అమలాపురంలో ఇటువంటి షాపింగ్ మాల్స్ ప్రారంభించడం శుభపరిణామం అని, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వారికి షాపింగ్ మాల్స్ వలన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా కలుగుతాయని అన్నారు. అదేవిధంగా జివి షాపింగ్ మాల్ ముందు ముందు మంచి లాభాలతో జిల్లాలో ఇతర ప్రాంతాల్లో నిర్మించి నిరుద్యోగ యువతకు దోహద పడాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ రెడ్డి నాగేంద్ర సత్య నాగమణి, వైసిపి తుని నియోజకవర్గ పరిశీలకులు చెల్లిబోయిన శ్రీనివాసరావు, వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్, మాజీ ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు, సుధా గణపతి, షాపింగ్ మాల్ ఎండీ ఉమామహేశ్వరరావు, మాజీ జెడ్‌పిటిసి సభ్యుడు చింతా శంకర మూర్తి, ఎంఎన్‌వి ప్రసాద్, రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జివి మాల్ ప్రారంభోత్సవంలో సినీ నటి మీనాక్షి చౌదరి

అవాస్తవ కథనాలపై క్షమాపణ చెప్పాలి

ఎంఎల్ఎ చిట్టిబాబు

ప్రజాశక్తి - మామిడికుదురు

నగరం ఎంఎల్ఎ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బైజూస్, కంటెంట్, ట్యాబ్ లపై ఒక పత్రిక ప్రచురించిన అవాస్తవాలపై క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ పెత్తందారుల్ని, కుల దురహంకారుల్ని తరిమికొట్టే రోజు వస్తుందని అన్నారు. పెత్తం దారుల పిల్లలు ట్యాబ్ లు వాడితే విజ్ఞానం కోసం, పేదలు వాడితే పోర్న్ వీడియోల కోసమని అవాస్తవమైన వార్తలు రాయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ఎస్‌సి, బిసి, మైనారిటీ పిల్లలు మీద పెత్తంజారీ భావజాలంతో నిందలు వేయడం తగదన్నారు. సమావేశంలో నగరం పిఎసిఎస్ ఛైర్‌పర్సన్ కటకంశెట్టి ఆదిత్య, బాలాజీ దేవస్థానం చైర్మన్ చిట్టూరి రామకృష్ణ, కుసుమ శ్రీధర్, కొమ్ముల రాము, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ చిట్టిబాబు

మహారాజశ్రీ 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

M.V.O.P. No. 4/2023

Between:
Savarapu Chanti
Savarapu Tataji ...*Petitioners*

AND

Chuttugulla Raja Ramesh and others ...*Respondents*

R-1: Chuttugulla Raja Ramesh, S/o. Yedukondalu, 87 years, R/o. D.No. 13, Maddulameraka, Kothapeta, Dr. B.R.Ambedkar Konaseema Dist., **(Driver of APSRTC Bus No. AP 29 Z 1750)**

పై నెంబరు పిటిషన్‌లో 1వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 04-01-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి 14-12-23 — **ఎస్.వెంకటరాజు**, అడ్వకేట్, రాజమండ్రి

పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి

ప్రజాశక్తి-యంత్రాంగం

తెలుగు ప్రజల ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాముల వర్ధంతి శుక్రవారం పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులుఅర్పించారు.

అమలాపురం భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటుకు మొట్టమొదటిసారిగా నాంది పలికిన పొట్టి శ్రీరాములు 58 రోజులు పాటు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ప్రాణ త్యాగం చేసి ఆంధ్రప్రదేశ్ అవతరణకు కారణభూతుడై అమరజీవిగా నిలిచారని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి నిర్వహించారు. . జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్, ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు. **మండపేట** పొట్టి శ్రీరాముల వర్ధంతి సందర్భంగా శుక్రవారం స్థానిక సంఘమేశ్వర కాలనీలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని ముత్యాల మాణిక్యాంబ ఆధ్వర్యంలో శ్రీరాములు చిత్రపటానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మద్రాస్ రాష్ట్రంలో తెలుగువారికి జరుగుతున్న అన్యాయాన్ని సహించలేక ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర కోసం 54 రోజులు నిరాహార దీక్ష చేసి 1952 డిసెంబర్ 15 మరణించారు. ఈయన దీక్ష ఫలితంగా అక్టోబరు 1 ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. **ఆత్రేయపురం** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం "అమరజీవి" శ్రీ పొట్టిశ్రీరాములు వారి వర్ధంతి నిర్వహించారు. ఎంపిడిఒ నాతి బుజ్జి, ఎంఇఒపి.వి.ప్రసాదరావు, మరియు మండల పరిషత్ పరిపాలనాధికారి టివి.సురేంద్ర రెడ్డి తదితరులు సిబ్బంది పాల్గొన్నారు. **అయినవిల్లి** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ తాడి వెంకట చార్యులు మండల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **కొత్తపేట** స్థానిక బస్టాండ్ సెంటర్లో ఉన్న పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి టిడిపి నాయకులు నివాళులు అర్పించారు టిడిపి ఆర్యవైశ్య నాయకులు తమ్మన సాయి ప్రసాద్, శ్రీఘాకోల్లపు రాధాకష్ణ కంఠంశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** మండలం పరిషత్ కార్యాలయంలో శుక్రవారం అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని నిర్వహించారు.

పొట్టిశ్రీరాములు చిత్రపటం వద్దకలెక్టర్ తదితరుల నివాళి

ఉపాధి పనుల తనిఖీపై గ్రామ సభ

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం మండలంలోని 19 గ్రామ పంచాయతీల పరిధిలోని ఎస్ ఆర్ పి సిహెచ్ నాగ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉపాధి హామీ చట్టంలో భాగంగా సామాజిక తనిఖీలు చేపట్టేందుకు ఐదు బందాలుగా ఏర్పడి గ్రామాల్లో తనిఖీ నిర్వహించినట్లు ఎపిఒ వెంకటలక్ష్మి తెలిపారు. శుక్రవారం మండలంలోని వాకతిప్ప గ్రామంలో ఉపసర్పంచ్ వజ్రపు సుదర్శన్ రావు అధ్యక్షతన జరిగిన ఉపాధిహామీ పథకం సామాజిక తనిఖీ గ్రామ సభ లో వారు పాల్గొని మాట్లాడారు . ఈ సందర్భంగా 2022 - 23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్రామంలో జరిగిన ఉపాధి పనులు పై సామాజిక తనిఖీలో సేకరించిన వివరాలను డిఆర్‌ప పి కోటేశ్వరరావు చదివి వినిపించారు. గ్రామ సభలో కార్యదర్శి శివ చక్రవర్తి, ఎస్ఆర్‌పిసిహెచ్.నాగ సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సృజనాత్మక ప్రాజెక్టులకే ప్రాధాన్యత

ప్రజాశక్తి-రామచంద్రపురం

విద్యార్థుల్లో సజనాత్మకమైన ప్రాజెక్టుల రూపకల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలని డిఇఒ ఎం.కమలకుమారి పిలుపునిచ్చారు. రామచంద్రపురం కత్తివెంటి పేర్రాజు పంతులు ఉన్నత పాఠశాలలో శుక్రవారం జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన సన్నాహక సమావేశాన్ని డివైఈవో నరసింహ ఫణి అధ్యక్షతన నిర్వహించారు. డిఇఒ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలోనూ సజనాత్మకత దాగి ఉంటుందని దానిని వెలికి తీసే ప్రయత్నం చేయాలన్నారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన ప్రాజెక్టులను ఈనెల 22,23 తేదీల్లో రామచంద్రపురం ప్రభుత్వ హై స్కూల్లో నిర్వహించే జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనకు పంపించాలన్నారు. జిల్లా సైన్స్ అధికారి గిరజాల వెంకట సత్యసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈనెల 19 విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో రామచంద్రపురం డివైఇఒ నరసింహ ఫణి, జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు కార్యదర్శి బి.హనుమంతరావు, సమగ్ర శిక్షా ఏఎంఓ పి.రాంబాబు, ఎంఇఒ పి.షాలెంరాజు, ప్రధానోపాధ్యాయులు ఎం అంబేద్కర్, ఎం వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పోస్టర్‌ను ఆవిష్కరణ జరిగింది.

ఘనంగా నాగేంద్ర పుట్టిన రోజు

ప్రజాశక్తి-అంబాజీపేట

భట్నవిల్లికి చెందిన టిడిపినేత పంబల నాగేంద్ర పుట్టినరోజు వేడుకలు శుక్రవారం మండల టిడిపి ఎస్‌సి నాయకులు చిన్నం బాల విజయారావు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. అనంతరం కేకును కట్ చేయించారు. సీనియర్ నాయకులు వక్కలంక బుల్లియ్య, రాష్ట్ర ఎంబిసి సభ్యులు యడ్లపల్లి తుక్కియ్య,మోకా శ్రీను తదితరులు తెలిపారు.

మహారాజశ్రీ 5వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

O.S. No. 80/2022

Between:
State Bank of India, R.A.S.M.E.C.C. & S.A.R.C., Danavaipeta, Rajahmundry, Rep. by its Manager, S.A.R.C. wing. ...*Plaintiff*

AND

Kadiyam Ram Kumar and Other ...*Defendants*

D-1: Kadiyam Ram Kumar, S/o. Satyanarayana, Hindu, aged 32 years, Business, D.No. 73-6-17, Narayanapuram, Opp. R.T.O. Office, Rajahmundry, E.G.Dist., Pin: 533105. ...*1st Defendant*

పై నెంబరు 1వ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 28-12-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి 13-12-23 — **ఎం.గోపాలకృష్ణ**, అడ్వకేట్, రాజమండ్రి

జనరల్ నోటీసు ప్రకటన

మహారాజశ్రీ కాకినాడ ఫస్ట్ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి సముఖమునకు

I.P. No. 40/2023

పిటిషనరు: జక్కా వీర నాగ శివ శ్రీనివాస్

AND

రెస్పాండెంట్లు:

1. తాడి (కొవ్వూరి) మణికంఠ రెడ్డి, S/o. తెలీదు, వయస్సు 40 సం॥లు, హిందూ, వ్యాపారం, సత్య గౌరీ థియేటర్ దగ్గరలో, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా, సెల్:7989852322.
2. చిన్నం వీరభద్రారెడ్డి, S/o. వీర వెంకటరెడ్డి, వయస్సు 45 సం॥లు, హిందూ, వ్యాపారం, వైఎస్ఆర్ విగ్రహం దగ్గరలో, కొంకుదురు గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా, సెల్: 9666699993.
3. పడాల సత్యనారాయణరెడ్డి, S/o. తెలీదు, వయస్సు 50 సం॥లు, హిందూ, వ్యాపారం, రామాలయం ఎదురుగా, పందలపాక గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా, సెల్: 9849516289.
4. కర్రి సుబ్బారెడ్డి, S/o. శేషారెడ్డి, వయస్సు 45 సం॥లు, శేషా మహల్ థియేటర్ ఎదురుగా, జి.మామిడాడ గ్రామం, పెదపూడి మంలం, కాకినాడ జిల్లా, సెల్: 9177751115.
5. కర్రి శివరెడ్డి @ జ్యోలపతి, S/o. తెలీదు, వయస్సు 40 సం॥లు, హిందూ, వ్యాపారం, ధ్వజ స్తంభం వీధి, జి.మామిడాడ గ్రామం, పెదపూడి మండలం, కాకినాడ జిల్లా, సెల్: 998583399.
6. కొవ్వూరి హరిరెడ్డి, S/o. తెలీదు, వయస్సు 31 సం॥లు, హిందూ, వ్యాపారం, లక్ష్మి నర్సాపురం పాటిమీద, జి.మామిడాడ గ్రామం, పెదపూడి మండలం, కాకినాడ జిల్లా, సెల్: 9652399993.
7. ఎరమాటి శ్రీనివాసు, S/o. కుసలయ్య, వయస్సు 40 సం॥లు, హిందూ, వ్యాపారం, బొడ్డు భాస్కర రామారావు వీధి, పెద్దాడ గ్రామం, పెదపూడి మండలం, కాకినాడ జిల్లా, సెల్: 9052545657.
8. కలగా నరేంద్ర, S/o. సుబ్బారావు, వయస్సు 45 సం॥లు, హిందూ, వ్యాపారం, బొడ్డు భాస్కరరావు కాలనీ, పెద్దాడ గ్రామం, పెదపూడి మండలం, కాకినాడ జిల్లా, సెల్: 9381322619.
9. పోలా రెడ్డి, S/o. తెలీదు, వయస్సు 40 సం॥లు, హిందూ, వ్యాపారం, లక్ష్మి నర్సాపురం, పాటిమీద, జి.మామిడాడ గ్రామం, పెదపూడి మండలం, కాకినాడ జిల్లా, సెల్: 9714165555.
10. యార్లగడ్డ రాజబాబు, S/o. తెలీదు, వయస్సు 50 సం॥లు, హిందూ, వ్యాపారం, పెద్దాడ గ్రామం, పెదపూడి మండలం, కాకినాడ జిల్లా.
11. మేడపాటి వెంకట సూర్యనారాయణరెడ్డి, S/o. మీరా రెడ్డి, వయస్సు 36 సం॥లు, హిందూ, వ్యాపారం, జి.మామిడాడ గ్రామం, పెదపూడి మండలం, కాకినాడ జిల్లా.
12. మేడపాటి రామారెడ్డి, S/o. నారాయణరెడ్డి, వయస్సు 38 సం॥లు, హిందూ, వ్యాపారం, జి.మామిడాడ గ్రామం, పెదపూడి మంలం, కాకినాడ జిల్లా.
13. సత్తి బాబారెడ్డి, S/o. నారాయణరెడ్డి, వయస్సు 42 సం॥లు, హిందూ, వ్యాపారం, జి.మామిడాడ గ్రామం, పెదపూడి మండలం, కాకినాడ జిల్లా.
14. అఫీషియల్ రిసీవర్, ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ జడ్జి కాంపౌండ్, రాజమహేంద్రవరం.

పై నెంబరు పిటీషన్‌లో పిటిషనరును ఇన్సాల్వెంట్‌గా డిక్లేర్ చేయించమనిన్ని, పిటిషనరు ఆస్తిని మేనేజ్ చేయుటకు అఫీషియల్ రిసీవర్ను నియమించుటకు వగైరా సంగతులతో పిటిషనరు ఇన్సాల్వెంట్ పిటిషన్ దాఖలు చేసినందున అందుకు ఆక్షేపణలు తెలియచేయుటకు పై కోర్టు వారి ఎదుట **ది. 11-01-2024 తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు** ఆక్షేపణదారులు హాజరు అయ్యి మీరు మీ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియచేయడమైనది.

పిటిషనరు తరపున అడ్వకేట్
వందే విజయ రాజ్‌కుమార్
గణపతి నగర్, సామర్లకోట, కాకినాడ జిల్లా
సెల్: 8555051549, 9951063349